కథ

# తక్షణ కర్తవ్యం

రాచపూడి రమేష్‌బాబు

"నా సమస్యకొక దారి దొరికిందోయ్ శంకరం! మా ఆఫీసులో పని చేసే నారాయణే నాకా దారి చూపించాడు" నవ్వుతూ చెప్పాడు రాజారావు, నేనతని ఇంట్లోకి అడుగుపెట్టగానే.

నాకు ఆశ్చర్యానందాలు ఒకేసారి కలిగాయి. అంత త్వరగా రాజారావు కొక పరిష్కారం దొరికినందుకు ఆనందం కలిగినా, దాన్ని చూపించింది, 'తన కింద పని చేసే సబార్డినేట్ నారాయణ' చెప్పడం నాకు కొంత వింతగా తోచింది. కారణం, ఆ నారాయణ గురించి రాజారావు ఎప్పుడూ చిరాకుపడుతూనే ఉండేవాడు.

'మా ఆఫీసులోని యూడీసీ నారాయణతో నాకు పెద్ద తలనొప్పిగా వుందోయ్. దారిన కనబడే కంపనంతా వెంట తగిలించుకుంటూ వుంటాడు. మొన్నొక రోజు ఆఫీసులో ఇన్స్‌పెక్షనని మేమంతా తెగ హడావిడి పడుతున్నామా... ఈ నారాయణ తాపీగా సాయంత్రం నాలుగింటికి ఆఫీసుకు తగలడ్డాడు. దానికి అతను చెప్పిన కారణం వింటే నీకు మతిపోతుంది. ఎవరో దారినపోయే దానయ్య కారు ఏక్సిడెంట్ చేసి ఆపకుండా వెళ్లిపోతున్నాడట. ఈ నారాయణ అతని కారును తన బైక్‌తో ఛేజ్ చేసి ఆపి, నలుగుర్నీ పోగేసి, గాయపడిన కుర్రాడిని ఆ కార్లోనే హాస్పిటల్‌కు చేర్చి, పోలీస్ కంప్లెయింట్ చేసి వస్తున్నాడట. మరోసారి సిటీ బస్‌లో కాలేజీ కుర్రాడో అమ్మాయిని ఈవ్ టీజింగ్ చేస్తున్నాడని, ఆ స్టూడెంట్‌ని చితకబాదాడట. స్టూడెంట్లంతా మా ఆఫీసుకు కట్టకట్టుకొని దాడిచేయడానికి వచ్చేశారు. వాళ్లకు సర్దిచెప్పేందుకు నా తలప్రాణం తోక కొచ్చింది" అన్నాడోసారి నాతో రాజారావు, నారాయణపై చిందులు తొక్కుతూ.

అటువంటి దుందుడుకు స్వభావం గల నారాయణ రాజారావు సమస్యకు పరిష్కారం చూపడమేమిటి? అన్న ధర్మసందేహం కలిగింది నాకు, వెంటనే.

డిగ్రీ కాలేజీలో, యూనివర్సిటీలో నేనూ, రాజారావూ క్లాస్ మేట్స్‌మి. మా ఇద్దరికీ గల సాహిత్యాభిలాష మా మధ్య సాన్నిహిత్యాన్ని పెంచింది. చదువైపోయినతరువాత నేను హై స్కూల్లో టీచరుగా, రాజారావు ఓ కీలకప్రభుత్వశాఖలో ఉన్నతోద్యోగిగా సెటిలయ్యాం. నేను పనిచేసే పల్లెటూరు, రాజారావు వుండే పట్టణానికి దగ్గరలోనే వుండడంతో, నెలకొకసారైనా, నేను రాసిన కవితలు పట్టుకొని, ఏ ఆదివారమో రాజారావు ఇంటికి వెళ్లి పోతూవుంటాను. రాజారావుకు కవితలు రాసే తీరికలేకపోయినా, వాటిని విని విమర్శలు చేసే ఓపిక కావలసినంత వుంది. అందుకే ఎంత బిజీలో వున్నా, నాకో గంట సమయం కేటాయించడానికి ఏమీ ఫీలవడు.


ఆర్థికసమస్యలతో చదువును అర్ధంతరంగా ఆపి, బాల కార్మికులుగా మారినవారి కోసం మేము కొందరు మిత్రులతో ఓ స్వచ్ఛందసంస్థను నడుపుతున్నాం. విరాళాలు సేకరించి, ఆ పిల్లల్లో కొందరికైనా వారికి కావలసిన పుస్తకాలు కొనివ్వడం, ఫీజులవీ కట్టించి నైట్ కాలేజీల్లో, స్కూళ్లలో చేర్పించడం చేస్తున్నాం. ఆ పని మీద కూడా రాజారావును రెండు-మూడు సార్లు కలిశాను. రాజారావు మాకో వెయ్యి రూపాయలు డొనేషన్ ఇవ్వడంతో పాటు, మరో ఇద్దరు-ముగ్గురు దాతల చిరునామాలిచ్చాడు.

"ఇలా డొనేషన్లు పోగెయ్యడం పెద్ద పని కాదు కానీ శంకరం, నాకూ మీతో కలిసి పనిచేయాలనుందోయ్. కానీ ఈ దగుల్బాజీ డిపార్ట్‌మెంట్‌లో అంత టైమెక్కడుంది? నీలా అదృష్టవంతుణ్ని కాను" అన్నాడొకసారి నాతో, విచారంగా రాజారావు.

"పోనీ ఒక పని చెయ్యి. ఎవరైనా నీకు తెలిసిన పేదకుర్రాడి చదువుకయ్యే ఖర్చునంతా నువ్వే భరాయించి చూడు, నీ కళ్ల ముందే వాడుఅభివృద్ధిలోకొస్తే నీకదో తృప్తి. నువ్వు కూడా మా హోమాగ్నికి సమిధనొకటి ధారబోసేనని ఆనందించవచ్చు" నవ్వుతూ చెప్పాను నేను.

000

పదిరోజుల క్రితం నేను, రాజారావు ఇంట్లోకి



వెళ్లేసరికి, అతనేవో ఆఫీసు ఫైల్సు చూసుకుటూ వున్నాడు.

"ఆదివారం కూడా ఈ సంసారాన్ని ఇంటికి తీసుకొస్తే ఎలా బాబూ? నువ్వు రిలాక్సయ్యేది ఎప్పుడూ?" నవ్వుతూ అడిగాను.

"ఏం చేస్తాం? వర్కు బర్డెన్ తగలడింది. సరే కానీ ఈ నారాయణతో చచ్చిపోతున్నామయ్యా బాబూ, మొన్న ఇండిపెండెన్స్ డే రోజు నేను ఆఫీసులో లేను. అర్జెంటు పనిమీద హెడ్డాఫీసుకు వెళ్లి, ఆ రోజు కూడా పనికాక, అక్కడే వుండిపోయాను. ఈ లోగా నారాయణ అందరి పీకల మీదకూ తీసుకొచ్చాడు. మా ఆఫీసు సూపర్నెంటు ఈ విషయంగా అతనికో మెమో కూడా తయారుచేశాడు. దాన్ని చూడు, విషయం నీకే అర్థమౌతుంది" అప్పుడే తాను సంతకం చేసిన తాఖీదు నొకదాన్ని నా చేతిలో పెడుతూ అన్నాడు రాజారావు. నేనాత్రంగా చదివానా మెమోను.

"స్వాతంత్ర్యదినోత్సవం నాడు జెండా వందనం జరుగుతూ వుండగా, యుడీసీ నారాయణ ఆ కార్యక్రమానికి ఆలస్యంగా హాజరమవడమే గాక, మధ్యలో నానా రభసా సృష్టించాడు. జెండా కర్రను లాగేసి, విసిరివేయడమే గాక, జెండాను కూడా అగౌరవపరచడం జరిగింది. ఇది జాతికే అతను చేసే ద్రోహం. ఈ కారణంగా అతన్ని ఎందుకు శిక్షించరాదో సంజాయిషీ కోరడమైనది" ఇది ఆ మెమో సారాంశం.

"ఈ నారాయణకేమైనా మెంటలా? ఏం జరిగిందసలు?" అయోమయంగా అడిగాను.

"ఏమో నాకూ తెలియదు. నేను హైదరాబాదు నుండి ఉదయమే వచ్చాను. ఆఫీసు అటెండరు నిన్న సాయంత్రమే ఆఫీసు టపాలు ప్యాడు ఇంటికి చేర్చి వెళ్లిపోయాడట. సూపర్నెంటు ఊళ్లో లేడట. రేపు ఆఫీసుకు వెళ్తే విషయం తెలుస్తుంది. ఇది మామూలు విషయం కాదు గదా. నారాయణ మీద క్రిమినల్ కేసు ఫైలు చేయాలి. ఉద్యోగం పోయినా పోవచ్చు. మాకో పీడ వదుల్తుంది!" కోపంగా పళ్లు కొరికాడు రాజారావు.

నాకు తొందర పని వుండి రాజారావు దగ్గర సెలవు పుచ్చుకున్నాను. ఆ రోజు నారాయణ మీద అంత చిందులు తొక్కిన రాజారావు, మళ్లీ అతన్ని వెనకేసుకురాడంలో గదా అంతర్యమేమిటో నాకు బొత్తిగా బోధపడలేదు!

000

"నువ్వింకా ఆ నారాయణనీసరికే ఇంటికి పంపేసి వుంటావనుకున్నానే! అతను చేసింది సామాన్యమైన నేరమా? సాక్షాత్తు జాతీయపతాకాన్ని అగౌరవపరచాడు గదా! ఇంకా ఆ మహానుభావుడి నెందుకు నెత్తి మీద పెట్టుకుంటావు?" అడిగాను కోపంగా రాజారావును.

"స్వామీ, కూల్ డౌన్, కాసేపలా నింపాదిగా కూర్చో. రాజీ, కాస్తా చల్లటి మజ్జిగ రెండు గ్లాసుల్లో పంపు" ఇంట్లోకి చూస్తూ కేకేశాడు రాజారావు.

నాకేమీ అంతుపట్టలేదు. పనమ్మాయి తెచ్చిన మజ్జిగను గుటక లేస్తూ కూర్చున్నాను.

తాను చూస్తున్న ఫైల్లో ఏవో సవరణలు చేసి, రాజారావు, పెన్ను మూసిపెడ్తూ, "అలా ఓ సారి పార్కు వైపు వెళ్లొద్దామా శంకరంయ్ ఈ కాంక్రీట్ జనారణ్యంలో వుండి వుండీ ఊపిరాడ్డం లేదు" అన్నాడు.

రాజారావు వుంటున్న వీధి చివరలోనే వుందో మునిసిపల్ పార్కు. సాయంత్రపు వేళ కావడంతో ఆడుకునే పిల్లలతో, ఈవెనింగ్ వాక్కు వచ్చిన వాళ్లతో సందడిగా వుందది. పల్లీలు, బఠాణీలమ్మే కుర్రాడు కేకేస్తూ, తిరుగుతున్నాడు. చెరో పల్లీల పేకెట్టూ తీసుకొని, ఓ చెట్టు కింద సిమెంటు చప్టాపై పల్లీలు నములుతూ సుఖాసీనులయ్యాం.

కాసేపు ఆ వారం పుస్తకాల్లోని కవితల గురించి చర్చించిన తరువాత, నింపాదిగా టాపిక్కు వచ్చాడు రాజారావు. "ఏమో అనుకున్నాను శంకరం. ఆ నారాయణ సామాన్యుడు కాదయ్యా!" అన్నాడు తాపీగా.

వాడు వెళ్లినట్లే వెళ్లి, నారాయణ దూరం కాగానే మళ్లీ గౌరి గుడిసెలోకి దూరి ఆమెపై అత్యాచారం చెయ్యబోయాడట. ఆమె భయంతో దూరంగా పరుగెత్తడంతో, వెంటబడి ఒంటిపైనున్న చీరను లాగి పారేశాడట. దిక్కుతోచని స్థితిలో ఆమె, ఆఫీసులో జెండా వందనం జరుగుతూ వున్న చోటికి పరుగెత్తుకుంటూ వచ్చిందట.

"ఆ విషయం జెండా కర్రను విసిరికొట్టినప్పుడే తెలిసిందిగా. పరమనీచుడూ, దౌర్భాగ్యుడూ, దేశద్రోహీ అని!" పళ్లు పటపటా కొరుకుతూ అన్నాన్నేను.

రాజారావు పుసుక్కున నవ్వి, "నేనూ అలాగే అనుకున్నానోయ్ ముందు. కానీ ఆఫీసుకు వెళ్లి నలుగుర్నీ విచారించిన తరువాత అసలు విషయం తెలిసింది. ఆ సూపర్నెంటు సుందరమూర్తికీ, నారాయణకూ పాతగొడవలేవో వున్నాయట. అందువల్లే, ఆ సంఘటనకలా రంగు పులిమి నారాయణకు ఉద్వాసన చెప్పాలనుకున్నాడు" అన్నాడు రాజారావు, పల్లీలు నములుతూ.

"ఇంతకూ ఆ రోజేం జరిగిందట?" ఆత్రంగా అడిగాను నేను.

"ఈ మధ్యనే మా ఆఫీసులో కేంటీన్కని విడిగా ఓ బిల్డింగ్ కట్టించాంలే. ఆ భవనం నిర్మాణంలో వున్నప్పుడు, నలుగురైదుగురు కూలీలు రోజూ అక్కడ పనిచేసేవాళ్లు. వాళ్లలో గౌరీ అనే ఆడకూలీ కూడా వుందిలే. ఆ వర్క్ చేయించిన తాపీ మేస్త్రీ శీనయ్య తాగుబోతు, పెద్ద రౌడీ కూడా. విధవరాలైన గౌరి పైన వాడు కన్నేశాడట. అప్పుడే నారాయణ రెండు-మూడు సార్లు ఆ శీనయ్య పైన కేకలేశాడట.

"ఆ రోజు ఉదయం స్వాతంత్ర్యదినోత్సవం సంబరంలో పాల్గొనేందుకు నారాయణ ఉదయం ఎనిమిదింటికే హడావిడిగా ఆఫీసుకు వస్తున్నాడట. సిటీ బస్సు దిగి, లేబర్ కాలనీ లోంచి అడ్డదారిలో నడిచొస్తున్నాడట. ఆ సరికే పూటుగా తాగిన శీనయ్య, గౌరి గుడిసె ముందు జేరి, ఆమెను బయటకు రమ్మని అసభ్యంగా తిడుతూవున్నాడట. గౌరి, ఆమె నాలుగేళ్ల కొడుకు భయంతో వణికిపోతున్నారట. శీనయ్య రౌడీయిజానికీ, వాడి వెనకున్న ముఠాకూ దడిచి, చుట్టుపక్కలవాళ్లెవరూ వాణ్ని అడ్డుకునే సాహసం చెయ్యరట.

శీనయ్య ఆగడం చూసిన నారాయణ, వాణ్ని ఎడాపెడా నాలుగు వాయించి, ఇంకా అక్కడే వుంటే పోలీస్ కంప్లెయింట్ ఇస్తానని వార్నింగిచ్చి పంపించాడట. వాడు వెళ్లినట్లే వెళ్లి, నారాయణ దూరం కాగానే మళ్లీ గౌరి గుడిసెలోకి దూరి ఆమెపై అత్యాచారం చెయ్యబోయాడట. ఆమె భయంతో దూరంగా పరుగెత్తడంతో, వెంటబడి ఒంటిపైనున్న చీరను లాగి పారేశాడట. దిక్కుతోచని స్థితిలో ఆమె, ఆఫీసులో జెండా వందనం జరుగుతూ వున్న చోటికి పరుగెత్తుకుంటూ వచ్చిందట. క్షణాల్లో జరుగుతున్నది గ్రహించి నారాయణ, జెండా కర్రను



# తెల్లోళ్ల దేశంలో తెలుగు పాశం

హైదరాబాదులో ఏ తెలుగువాణ్ని కదిపినా 'ఐ లైక్ టెల్గూ వెరీ మచ్' అని ఇంగ్లీషు మొహం వేసుకుని, తెలుగు భాష మీదవున్న వాళ్ల అభిమానాన్ని కనీసం ఇంగ్లీషులోనైనా వ్యక్తం చేస్తున్నారు. ఎంతో సంతోషంగా వుంది.

యు.కె.లో వున్న కొన్ని వందలమంది తెలుగువారిలో చాలామంది వైద్యవృత్తిలో వున్నారు. అమ్మని వదిలి దూరం వెళ్లిన పిల్లలు అమ్మ కోసం బెంగెట్టుకున్నట్లు, మాతృభాషకు దూరంగా బ్రతికే మాకు అలాంటి బెంగ జ్వరమే పట్టుకుంది. డాక్టర్లం కాబట్టి ఈ జ్వరానికి సరైన మందేమిటా అని ఆలోచిస్తూ, తెలుగువాళ్లం అప్పుడప్పుడు కలుసుకుని తెలుగులోనే మాట్లాడుకోవడం ప్రారంభించి, చాలా సంవత్సరాల క్రితం లండన్‌లో ప్రఖ్యాత సైకియాట్రిస్టు డాక్టర్ వ్యాకరణం అచ్యుతరామారావు గారు. ఏటా తెలుగు డాక్టర్లు తమ కుటుంబాలతో కలుసుకునే ఏఎంజిఆర్ (ఆంధ్రా మెడికల్ గ్రాడ్యుయేట్స్ రీయూనియన్) కు నాంది పలికి, ప్రతి ఏటా ఈ సమావేశాల్లో ప్రఖ్యాత తెలుగు ప్రముఖుల్ని ఆహ్వానించి, తెలుగులో సాంస్కృతికకార్యకలాపాల్ని ప్రెజంటించ డానికి ప్రోత్సాహబీజం నాటారు. అలా ప్రారంభించిన వార్షికకార్యక్రమాలు, యేటా ఇంగ్లండులో తెలుగువారి జీవితాన్ని హాస్యంగా, వ్యంగ్యంగా చెప్పే నాటికలతో అధికప్రాచుర్యం పొందాయి. కథారచయిత డాక్టర్ కె. వివేకానందమూర్తి ఈ నాటకాల్ని రాస్తే, డాక్టర్ అచ్యుతరామారావు, డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి (ప్రఖ్యాతకవి శ్రీదేవరకొండ బాలగంగాధర తిలగ్గారబ్బాయి) వగైరా తెలుగు డాక్టర్ యాక్టర్లు, వారి కుటుంబాలు చక్కగా ప్రదర్శిసూవున్నారు.

అయితే యు.కె.లో తెలుగును ఇంకా ఇంపు చెయ్యాలనిపించింది. డాక్టర్ వివేకానందమూర్తి యు.కె. తెలుగును స్మరించేలా 'యుక్త (యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ {UKTA}అని ప్రారంభిం చాలని రామారావుగారిని సలహా అడిగారు. ఆయనను అంతా 'రామారావుగారనే అంటారు (అసలు బుర్రలో మిగిలిన 'తెలుగు భాషే వీగ్గా వుంటే దానికి తోడు 'వ్యాకరణం' కూడా ఎందుకూ అని) .




రామారావుగారు 'యుక్త'కి సై అన్నారు. 'యుక్త' యుక్తంగా, ముక్తంగా, తెలుగు పువ్వై మెరిసింది. కానీ తెలుగుదనాల గాలికి నిలబడే ధైర్యాన్ని పుంజుకోలేదు. ఎక్కడ తెలుగు వాడు ఉంటాడో అక్కడ ఇంగ్లీషు ఉంటుంది. ఎక్కడ తెలుగువారు వుంటారో అక్కడ తెలుగు అసోసియేషన్ వుంటుంది. వంద మంది తెలుగువారుంటే నూటొక్క తెలుగు అసోసియేషన్‌లు వుంటాయి. అంతా కలిసి పెట్టుకున్నదీ, అందరూ విడివిడిగా పెట్టుకున్నవీ కలిపి, ఈ అలవాటు ఆంధ్ర నుంచి అమెరికాకు పాకి, యు.కె. చేరి మేకైంది. ఏవయితేనేం తెలుగు మీద అభిమానం, వ్యామోహం పెరుగుతున్నాయి. తెలుగు మా యు.కె.లో బాగా బ్రతుకుతోంది. ఇక్కడి కొచ్చాక ఈ ఆంధ్రదేశం తెలుగు వింటుంటే మేం ఈ స్థాయికి ఎప్పుడు దిగుతామా అనిపిస్తుంది. ఇప్పటి తెలుగు సినిమాలు మన తెలుగు భాషాసంస్కృతికి ఎంత గొప్పగా అద్దం పడుతున్నాయి. ఏ హీరో నోట విన్నా లెగు, యెల్లు, యిరగదీస్తా... ఎన్ని మాండలికాలు! తెలుగు వొత్తులన్నీ ఎంత బాగా కొడిగట్టేశాయి! ఏమైనా యు.కె.లో వున్నా, మాకు మన తెలుగు భాషను పరిరక్షించుకోగలమన్న నమ్మకం-ఇక్కడ తెలుగు విన్నాక బాగా కుదిరింది.

తెలుగు సోదరా-నిత్తవండీ/తెలుగు సోదరీ-మరెల్తావండి
తవరంతా తెలుగు బాసని యిరగదియ్‌టానికి-
నడువులు బిగించి లెగండిమరి/తెలుగు బాసకీ జాయ్!

- కె. వివేకానందమూర్తి

---

పీకి, ఆ గుడ్డను ఆమె ఒంటికి చుట్టు కోవడానికి ఇచ్చి, అదే కర్రతో శీనయ్యను తరిమికొట్టాడు. సమయానికి మరే గుడ్డా దొరకని స్థితిలో, ఒక అబల మానప్రాణా లను కాపాడడానికి జాతీయపతాకమే ఆధా రమైంది. అది జెండాను అగౌరవపరచడం అని నేను అనుకోవడం లేదు.



"ఆ తరువాత శీనయ్యపై పోలీస్ కంప్లెయింట్ ఇచ్చి నారాయణ, మరో ఇద్దరు కొలీగ్స్, వాణ్ని అరెస్ట్ చేయించారు. ఇదీ ఆ రోజు జరిగింది!" అని ముగించాడు రాజారావు.

"బావుంది, బాధ్యత గల పౌరుడుగా నారాయణ సమయోచిత నిర్ణయం తీసు కున్నాడన్నమాట. మరి నీ సమస్య ఎలా తీరింది?" అడిగాను కుతూహలంగా, నేను.

"మా ఆఫీసులో డెయిలీ వేజెస్ కింద గౌరిని కాంట్రాక్ట్ లేబర్‌గా తీసుకున్నాం. అలాగే ఆమె కొడుకు హరిని, దగ్గరలోని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎల్కేజీలో వేసి వాడి ఫీజులని నేనే భరాయించాలనుకుంటున్నాను" చిరునవ్వుతో అన్నాడు రాజారావు.

పొద్దు వాలుతుండడంతో పక్షులు కిలకిలారావాలు చేస్తూ తమ గూళ్లకు చేరుకుంటున్నాయి. అస్తమిస్తున్న సూర్యుడిలో కనిపిస్తున్న రంగులు, నాకు త్రివర్ణపతాకంలోని రంగుల్లాగే తోచాయి.

'రాజారావు, నారాయణ'ల్లా ప్రతిపౌరుడూ ఎంతో కొంత సామాజిక బాధ్యత పంచుకుంటే, ఎందరో అభాగ్యుల కన్నీళ్లు కొంత మేరకైనా తుడిచినట్లవుతుంద నిపించింది నాకు.

'విజయీ విశ్వ తిరంగా ప్యారా, ఝండా ఊంచా రహే హమారా' దేశభక్తిగీతం మదిలో మెదలుతుండగా ఆకాశంలో ముగ్ధమనోహరంగా కనిపి స్తున్న త్రివర్ణపతాకానికి మనసులోనే సెల్యూట్ చేశాను నేను.